విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 20 అక్టోబరు, 2024. 4 పేజీలు

పల్లె పండగతో గ్రామీణ అభివృద్ధికి శ్రీకారం: ప్రశాంత్ రెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు: పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామీణ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తెలిపారు శనివారం కాలనీలో పది లక్షల రూపాయలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా గ్రామస్తులే నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఆమె అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే దీపాలకి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చేటట్లు ప్రయత్నాలు జరుగుతున్నాయని అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో అంచలంచలుగా పేద ప్రజల కొరకు అన్ని అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి తాసిల్దార్ చంద్రశేఖర్ మండల టిడిపి అధ్యక్షులు చెమ్మకుల శ్రీనివాసులు నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి పాశం శ్రీహరి రెడ్డి బెజవాడ గోవర్ధన్ రెడ్డి ఎస్ సత్యం రెడ్డి విడవలూరు మాజీ సర్పంచ్ టక్క భాస్కర్ పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పారిశ్రామికంగా ఆత్మకూరు అభివృద్ధికి అపార అవకాశాలు: ఆనం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: సోమశిల, హై లెవెల్ కెనాల్, సంగం బ్యారేజ్ సాగునీటి ప్రాజెక్టులు, మూడు జాతీయ రహదారులు, రైల్వే లైను ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, అన్ని రంగాల్లో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో అనంతసాగరం, మర్రిపాడు మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం మంత్రి నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్బాలికల పాఠశాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలో ఆలయాల మరమ్మతులకు 5 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. రూ 50 వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 10వేలు ఈ నెల నుంచి మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను మొదలు పెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. అలాగే మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు సీసీ రోడ్లకు ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని చెప్పారు. రూ. 5 కోట్లతో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అలాగే రేషన్ షాప్ దుకాణాల్లో కూడా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తన అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50గోకులాలను మంజూరు చేశారని చెప్పారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు.

చురుగ్గా సభ్యత్వ నమోదు:

ప్రతి ఒక్క కార్యకర్త కూడా పార్టీ సభ్యత్వనమోదుకార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికితమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్లైన్ లో చెల్లించాలని, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ భరోసాగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఎన్టీఆర్ భవన్ పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యాలయ శాశ్వత భవనం నిర్మిస్తాం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మే 27 నాటికిఆత్మకూరులోశాశ్వతంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్నవారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చుఏ అధికారి కూడా అడ్డుకోరుఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఆత్మకూరు అభివృద్ధితోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ పరిశీలకులు కార్తీక్ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో స్పోర్ట్స్ పాలసీలను ప్రకటిస్తాం: శాప్ ఛైర్మన్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని, గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన క్రీడారంగానికి సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలోని మొఘళ్లపాలెంలో జరుగుతున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నెల్లూరు పట్టణంలోని ఏసీ సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంను శనివారం ఆయన పరిశీలించారు. తొలుత మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పనులను పరిశీలించి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులతో ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, మరో 15రోజుల్లో ఇండోర్ స్టేడియంను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంను పరిశీలించి నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, దానిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి కేవీకేలు, ఇండోర్ స్టేడియంలు, అవుట్‌డోర్ స్టేడియంలు, డీఎస్ఏల పనితీరు, క్రీడారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. 2017లో మాజీ కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు కోరిక మేరకు అప్పటి ప్రభుత్వం 150 ఎకరాల భూమిని మల్టీపర్పస్ క్రీడా వికాస కేంద్రం కేటాయించిందని, రూ. 8కోట్లతో నిర్మాణాలను చేపట్టి సుమార్ 90శాతం పనులను కూడా పూర్తి చేసిందన్నారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్వీర్యం చేసిందని, ఐదేళ్లుగా రాష్ట్రంలోని క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలు, స్టేడియాల నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి మరో 15రోజుల్లో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంనువినియోగంలోకి తీసుకొస్తామన్నారు. 2027లో నేషనల్ గేమ్స్‌ను మన రాష్ట్రంలోనే నిర్వహించాలనే దృఢసంకల్పంతో చంద్రబాబునాయుడు ఉన్నారని, దానికి తగ్గట్టుగానే అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసేలా క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించి దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారుచేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేవీకేలు, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా క్రీడారంగంలో పారిశ్రామికవేత్తలు, ప్రజా ప్రతినిధులు,ఔత్సాహికులు, మాజీ క్రీడాకారులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ ఆర్కే ఎథిరాజులు నెల్లూరు నియోజకవర్గనాయకులు ,చేజెర్లవెంకటేశ్వరరెడ్డి ,పలువురునాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు,కొచ్ లు, పాల్గొన్నారు.

ఇందుకూరుపేట, గూడూరు

పోలీసు స్టేషన్లను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఇందుకూరుపేట, గూడూరుపోలీసు స్టేషన్లపోలీసు స్టేషన్లను సందర్శించిన యస్పి కృష్ణకాంత్. పరిధులు, భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్ట్ లను, రిసెప్షన్ గదిని పరిశీలించి, పచ్చదనం పెంచాలని సూచించి, స్టేషన్స్ పరిధిలో ఉన్న నేర శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించిన యస్పి ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి.పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ లు, సస్పెక్ట్ లు పాత నేరస్తులపై నిఘా పెంచాలని ఆదేశాలు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, సదరు కేసులలో తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ద్విచక్ర వాహనాలను నడిపే పోలీస్ సిబ్బంది, అధికారులు తప్పక హెల్మెట్ ధరించాలని,లైసెన్స్ కలిగిఉండాలని,బైకును కండిషన్ లో ఉంచుకోవాలని సూచించారు.మండల పరిధిలోని గ్రామాలను సందర్శించి, ప్రజలతోమమేకమై, గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణచర్యలు,సైబర్ మోసాల గురించి, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి అవగాహన కల్పించాలన్నారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి,ఏమైనా సమస్యలు ఉన్నాయా అనివారి యొక్కగ్రీవెన్స్లు అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్శనలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరావు, సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

విశాలాంధ్ర -కావలి : కావలి కోర్టు ప్రాంగణంలో హైకోర్టు వారి సూచనల మేరకు ప్రతి నెల మూడవ శని వారంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా కోర్టు పరిసర ప్రాంతాలను శుభ్ర పరుచినారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది కలిసి శుభ్ర పరుచుకున్నారు. అలాగే కోర్టు ప్రాంగణంలో కొన్ని చెట్లు కూడా నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి. ఇ.సుధాకర్, ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ జి.విక్రమ్ సింహ, స్పెషల్ మేజిస్ట్రేట్ పి. పరుసురాం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ యం.మాలకొండారెడ్డి మరియు ఇతర న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

డిబిఎస్‌లో ముగిసిన వర్క్ షాప్

విశాలాంధ్ర-కావలి : వర్క్ షాప్ ల ద్వారా విద్యార్థుల సుజనాత్మకత పెరుగుతుందని తిరుపతికి చెందిన పద్మావతి ఐ. ఓ. టి సొల్యూషన్ ప్రతినిది పి .యోగానంద్ పేర్కొన్నారు. శనివారం మద్దూరుపాడు ఉన్న డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పి.సి.బి. డిజైన్ వర్క్ షాప్ లో విద్యార్థులకు పి .సి.బి డిజైన్ గురించి ఒక్క రోజు ఆన్ లైన్ లోను మరియు ఒక్క రోజు ఆఫ్ లైన్ లోను శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్ మరియు టి.వి లాంటి ఎలక్ట్రిక్ వస్తువులలో ఉపయోగించే ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు తయారి గురించి ఈ.సి.ఈ విభాగం విద్యార్థులకు ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేసారు. డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యబివృద్ధికి అవసరమైన అన్ని శిక్షణ తరగతి ఇప్పించడం జరుగుతుందని ఈ అవకాశం ప్రతి యొక్క విద్యార్థి వినియోగించుకొని నైపుణ్యాలను అబివృద్ధి పరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా .టి.వి రావు మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞాన నైపుణ్యాలను పెంచే ఇటువంటి వర్క్ షాప్ లు విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొన్ని ఇకముందు కూడా నిర్వహిస్తామని తెలియజేసారు. పై కార్యక్రమములో పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, ఈ.సి.ఈ విభాగం అధిపతి కె వేణుగోపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రహారంలో రెవెన్యూ గ్రామసభ

విశాలాంధ్ర -అనంతసాగరం: అనంతసాగరం మండలం అగ్రహారంలో శనివారం గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన తహసిల్దార్ కే వీర వసంతరావు ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ జరిగినది. ఈ సందర్భంగా జగనన్న భూ రక్ష పేరిట రీసర్వే లో అవకతవకలు జరిగిన నేపథ్యంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రీసెర్వేపై గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రభాకర్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-ఉదయగిరి: పల్లె పండుగ పంచాయతీ గ్రామ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నేలటూరు కుర్రపల్లి బీసీ కాలనీ జి చెర్లోపల్లి జి చెరువుపల్లి గ్రామాలలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన శనివారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 22 కోట్ల 67 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు గ్రామాల్లో బాగా దెబ్బతిన్న రోడ్లను మొదటిగా నిర్మిస్తున్నామని అన్నారు రోడ్ల నిర్మాణం డిసెంబర్ నెల లోపల పూర్తి చేస్తామని తెలిపారు గత ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థలను బ్రష్టు పట్టించిందని విమర్శించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నారని అన్నారు నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు నియోజకవర్గంలో తాగునీరు సాగునీరు పెద్ద పీట వేసి వ్యవసాయాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తారని అన్నారు అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లు తాగునీరు పై ప్రత్యేక దృష్టి పెడతారని అన్నారు శకునాల పల్లె పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్లకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా దుశ్యాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జడ్పీ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్ వమైనార్టీ నాయకులు షేక్ రియాజ్ మండల తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ సందాని ఎంపీడీవో అప్పాజీ ఎంఆర్ఓ సుభద్ర ఏపిడి గాయత్రి దేవి ఎంఈఓ తోట శ్రీనివాసులు ఎపిఓ శ్రీనివాసులు జనసేన నాయకులు రవీంద్ర సురేంద్ర కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సిపిఐ సీనియర్ నాయకులు గునుపాటి గోపాల్ రెడ్డి మృతి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సిపిఐ సీనియర్ నాయకులు గునుపాటి గోపాలరెడ్డి(93) శనివారం లేకుంటపాడులోని తన స్వగృహంలో మృతి చెందారు. దాదాపుగా 65 సంవత్సరాల నుంచి పార్టీలో కీలకపాత్ర వహించిన గోపాల్ రెడ్డి నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి గునుపాటి రామచంద్రయ్య సోదరుడు. గోపాల్ రెడ్డి 65 సంవత్సరాలుగా భారత్ కమ్యూనిసు పార్టీలో సభ్యునిగా కొనసాగుతున్న ముఖ్యంగా కొవ్వూరు తాలూకాలో పార్టీ నిర్మాణంలోఆయన కీలకపాత్ర వహించారు. లేగుంటపాడు గ్రామంలో పార్టీలో హరిజన దళిత కుటుంబాలకు అండగా నిలబడమే కాకుండా ఆ గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం కళ్యాణమండపం నిర్మాణం గ్రామంలో పలు రోడ్లు డ్రైన్ల నిర్మాణంలో గోపాల్ రెడ్డి కృషి ఎంతో ఉంది. గోపాల్ రెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా తన విశేష సేవలను అందించి రైతాంగపోరాటంలోజిల్లాలో కీలకపాత్రవహించిన వ్యక్తి అదేవిధంగా నెల్లూరులోని రామకోటయ్యభవన్ నూతన భవనంనిర్మాణంలోగోపాల్ రెడ్డి పాత్రముఖ్యమైనదనిచెప్పవచ్చు. గోపాల్ రెడ్డి మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే వి వి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ నెల్లూరునగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి,సిపిఐజిల్లామాజీ కార్యదర్శులు వి రామరాజు, సిహెచ్ ప్రభాకర్, పముజుల దశరథరామయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్ వాజ్, సిపిఎం జిల్లా నాయకులు చంద్రారాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు నిరంజన్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి తదితరులు గోపాల్ రెడ్డికి ఘనంగా నివాళి అర్పించివారికుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గోపాల్ రెడ్డి అంతిమయాత్ర శనివారం మధ్యాహ్నం లేగుంటపాడు లో జరిగింది. గ్రామంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొని గోపాల్ రెడ్డి ఘనంగా తుది వీడ్కోలు పలికారు.

మాలకొండ ఆదాయం రూ 6,43,000

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోనిఅయ్యవారిపల్లి పంచాయతీలో వెలసిఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ కి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు విచ్చేసి పూజలు అందుకుంటారు భక్తుల ద్వారా స్వామివారికి వివిధ రూపాలలోరూ. 6,43,000 వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఉపమిషనర్ కెవి.సాగర్ బాబు తెలియజేశారు.

కాలేరు గుంట గిరిజనులకు అన్నదానం

విశాలాంధ్ర -కావలి : కాలేరు గుంట గిరిజనులకు అన్నదానం నిర్వహించిన హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా ఈ సందర్భముగా ఘనిబాషా మాట్లాడుతూ కావలి పట్టణ కొత్తబజార్ నివాసులు అయిన కీర్తి శేషులు పేరూరి. లక్ష్మీకాంతమ్మ ప్రధమ వర్ధంతి సందర్భముగా వారి కుమారులు అయిన శివప్రసాద్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, సుమన్‌ల దాత్రుత్వంతో ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారి సాకారం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, సంస్థ సభ్యులు షేక్. చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

దోచుకున్న దాంట్లో పావలా వంతు సహాయం చేయండి

జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి



విశాలాంధ్ర-ముత్తుకూరు: వైసిపి నాయకులు తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ పేద కుటుంబాలకు తాము గత ఐదేళ్లలో వైసిపి నాయకులు దోచుకున్న దాంట్లో నుంచి కనీసం పావలా వంతు అయిన సహాయం చేయాలని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు హితువు శుక్రవారం ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయతీ చిన్న గిరిజన కాలనీలోని గిరిజనులకు తుఫాను కారణంగా నాలుగు రోజులు పాటు ఏ కూలి పనికి సైతం వెళ్లలేక అవస్థలు పడ్డ గిరిజన కుటుంబాలకు కూరగాయలు, పిల్లలకు బిస్కెట్స్ పంపిణీచేశారు. . గత ఐదేళ్లలో నియోజకవర్గంలో ఏ ఒక్క వనరులను సైతం వదిలి పెట్టకుండా దోచుకున్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, అనుచరులుతుఫాన్లు వర్షాల సమయంలో కనీసం 10 పైసలు కూడా ఏ ఒక్కరికి సహాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచల మండల కార్యదర్శి సందురి శ్రీహరి, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జమీలీ ఎన్నికల విధానాన్ని వ్యతిరేకించాలి

:మూలం రమేష్

విశాలాంధ్ర -అనంతసాగరం: అనంతసాగరం మండల సిపిఎం పార్టీ 3వ మహాసభ ఆమని చిరివెళ్ళ గ్రామంలో జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను జిల్లా కమిటి సభ్యులు గంటా లక్ష్మిపతి గారు ఆవిష్కరించారు. అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటాన్ని జిల్లా కార్యదర్శి మూలం రమేష్ గారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మహా సభకు అధ్యక్ష వర్గంగా వేము పెంచలయ్య, దావుద్ బాషా,శ్రీనివాసులు అన్నారు. ఈ మహా సభకు ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం జమిలి ఎన్నికలు తీసుకొనే వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. దీని వలన రాష్ట్ర స్వయం ప్రతిపతి కోల్పోయే అవకాశం ఉన్నది. రాష్ట్ర ల పెత్తనం మొత్తం కేంద్ర ప్రభుత్వం చేతులోకి వెళ్లి పోతుంది. కేంద్రం చేసే తప్పుడు విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తున్నది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేసే తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ సిపిఎం అన్నారు. ఈ రోజు ఉత్తర భారత దేశంలో బీజేపీ బలహీన పడుతుంది కావున దక్షిణ భారత దేశంలో బీజేపీ బలం పెంచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నది. మన రాష్ట్రం లో బీజేపీ బలపడానికి జనసేన పవన్ కళ్యాణ్ ను ఉపయోగించుకుంటున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు ములి వెంగయ్య,జిల్లా కమిటి సభ్యులు మంగళ పుల్లయ్యలు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి గురించి మాట్లాడం జరిగింది. అనంతరం పార్టీ మండల మహా సభ లో 7 మంది మండల కమిటి సభ్యులను, ముగ్గురు సభ్యులను ఆహ్వానితులుగా తీసుకోడం జరిగింది. మండల కమిటి సభ్యులు గా అన్వర్ బాషా, .సుబ్బరాయుడు,ఉప్పలపాడు మస్తాన్,సత్తార్, పెంచల నాయుడు, జక్రయ్య, ఖాదర్ వలీ మరియు ఆహ్వానితులుగా వేము పెంచలయ్య,గాడి సుధాకర్, కనగాల శ్రీనివాసులు లను తీసుకొన్నారు. అనంతసాగరం మండల సిపిఎం కార్యదర్శి గా అన్వర్ బాషా లను మహా సభ ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది మండలం లోని గ్రామాల శాఖ కార్యదర్శులు షబ్బీర్, దాదా మస్తాన్,నగులూరు వెంకటేష్,తిరుపతి నాయుడు, మహిళా శాఖ కార్యదర్శి విజయ లక్ష్మి మరియు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర - అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని మినగల్లు, రేవూరు గ్రామాలలోని ఐదు పాఠశాలలను కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని హాజరు పట్టిక, ఉపాధ్యాయుల హాజరు, రికార్డులను తనిఖీ చేశారు. రేవూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విరిగిన హెూర్డింగ్-త్రుటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రూరల్ పరిధిలోని పొట్టే పాలెం గ్రామం సమీపంలో నెల్లూరు చెరువు కట్టపై ఏర్పాటు చేపిన హెూర్డింగ్ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా విరిగి రహదారిపై పడింది. నిత్యం వేలాది వాహనాలుఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. హెూర్టింగ్ విరిగిపడే సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అధికారులు తక్షణం స్పందించి రహదారుల పక్కన ఏర్పాటు చేసిన హెూల్డింగ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని లేకపోతే పెనుప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంది.

మాలల చైతన్య సదస్సు

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలంలో చుండి అయ్యవారిపల్లి గ్రామం నందు నిర్వహించడం జరిగింది. సభకు మాల్యాద్రి అధ్యక్షత వహించగా కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు చిడితోటి శ్రీరాములు, వలేటి వారి పాలెం మండల మాల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు బీరకాయల మాధవ, మాల ఉద్యోగుల సంఘ సెక్రటరీ మద్దులూరి రమణయ్య జనరల్ సెక్రటరీ పొనుగోటి రామారావు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘ కో -ఆర్డినేటర్ చనమాల కోటేశ్వరరావులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికకై దిశా -నిర్దేశం చేయగా గ్రామ పెద్దలు మాల్యాద్రి, భాస్కర్, యువకులు, మహిళలు, విద్యార్థులు సభలో పాల్గొని జయప్రదం చేశారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామ కమిటీ నిర్వహించడం జరిగింది.

పొట్టెపాలెంలో పల్లె పండగ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరురూరల్ నియొజకవర్గం పరిధిలోని పొట్టెపాలెం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో సి.సి. రోడ్, డ్రైన్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోటం రెడ్డి యాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు పల్లె పండగ కార్యక్రమం ఉంటుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ని18 గ్రామాల్లో 2కోట్ల నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు ఇందుపూరు అచ్యుత్రెడ్డి, ఇందుపూరు ఉదయ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ అల్లాభక్షు, సర్పంచ్ ఏడుకొండలు, ఎంపీటీసీ నేరెళ్ళ నారాయణ, ఎంపిడిఓ శైలేంద్రకుమార్, పంచాయతీ రాజ్ ఈ ఈ,టిడిపి నాయకులుపొన్నల రామచంద్ర రెడ్డి, హరియాదవ్, నరసయ్య మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ లక్ష్మణరావు పలువురికి ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర -కావలి: అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా పనిచేసి న అంబటి లక్ష్మణరావు న్యాయవ్యవస్థకు వన్నెతెచ్చి నారు ఆయన పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలిచినారని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. జస్టిస్ లక్ష్మణరావు 82 ఏళ్ల వయసులో మరణించడం సమాజానికి న్యాయవ్యవస్థకి తీరని లోటుని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వెళ్ళలూరు గ్రామంలో జన్మించి న్యాయవాదిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ గా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి నారు విశ్రాంత న్యాయమూర్తిగా సామాజికపరమైన సేవా కార్యక్రమాలు కూడా పాలు పంచుకున్నారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి చైర్మన్గా ఎన్నికల వ్యవస్థలో సంస్కరణ కోసం పనిచేసిన గొప్ప ప్రజాస్వామ్య వాది అని ఆయన సేవలను కొనియాడారు. జస్టిస్ లక్ష్మణరావు నీతి నిజాయితీకి నిలువుటద్దమని నిరాడంబరముగా జీవిస్తూ ఆదర్శవంతమైన సమాజం నిర్మాణానికి తన వంతు కృషి చేసిన సామాజిక మేధావి అని ఆయన పలువురికి ఆదర్శప్రాయుడు వారిని మేధావులు న్యాయవాదులు న్యాయమూర్తులు స్ఫూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సు కు పాటుపడాలని కోరారు.

పాఠశాలలు, ప్రార్థన మందిరాల వద్ద మద్యం షాపులు తొలగించాలి :ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం షాపు అనుమతులు గుడి, మసీదు, చర్చి, బడి, నివాసాలమధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయటం వలన పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనుక కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి మద్యం షాపులను ఏర్పాటు చేసే స్థలాలను నిర్ణయించడంలో ఒకసారి అధికార యంత్రాంగానికి తగిన సూచనలు ఇవ్వాలని ఏఐవైఎఫ్కోరుతోంది. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నా శనివారం సిపిఐ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టిన మద్యంషాపు ఏర్పాటును జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేశారు అయితే మద్యం షాపు లైసెన్సో వచ్చేసేయ్ ఎక్కడ పడితే అక్కడ విచ్చల విడిగా షాపులు పెట్టడంజరుగుతుంది. ఎందుకంటే ఒక మద్యం షాప్ పెట్టాలంటే పక్కన స్కూల్ గుడి బడి,చర్చ్, మసీదులాంటి ప్రదేశాల్లో మద్యం షాపులకు పర్మిషన్ ఇవ్వకూడదని అయితే అయితే నెల్లూరు జిల్లా పరిస్థితి అందుకు భిన్నంగా టెండర్లు వచ్చిన వెంటనే ఎవరు ఇష్టం వచ్చినతీరులో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం షాపుల్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని పట్ల జిల్లా కలెక్టర్ స్పందించి స్కూల్లో బడిలో గుడి చర్చ్ మసీదులో ఉన్నచోటపెట్టకుండాఉండేలా చర్యలు చేపట్టాలని అలాగే బడి ప్రార్థన స్థలాలవద్ద షాపులు పెట్టినవారి షాపులను తక్షణం అప్రదేశాలనుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తుందని మున్నా అన్నారు. అదేవిధంగా నివాసలు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో పర్మిషన్ మంజూరు చేయకూడదని కలెక్టర్ నికోరుతున్నాం. పై విషయాలపై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో అఖిలభారత యువజనసమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాన్ని చేయడం జరుగుతుందని మున్నా అన్నారు. ఈసమావేశంలో బాదుల్లా, గౌస్బాషా,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు

ప్రజా విజ్ఞప్తుల దినంలో వచ్చిన ఫిర్యాదుపై విచారణ

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ తమపై అసత్యఆరోపణలుచేసి పోలీసుకేసు నమోదు చేయించాడని దానిపై బహిరంగ విచారణ జరిపి న్యాయం చేయాలని బోగోలు పంచాయితీకి చెందిన వార్డు సభ్యులు సూరపనేని శ్రీనివాసులు, గంగపట్లసనమ్మ, ప్రజా విజ్ఞప్తుల దినంలో కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం మండలపరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం, మండల విస్తరణాధికారి నయూమ్, విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డుసభ్యులు పంచాయితీ కార్యదర్శిని సమావేశపరిచి ఆగస్టు 28వతేదీ పంచాయితీ సాధారణ సమావేశం అనంతరం జరిగిన పరిణామాలపై లిఖిత పూర్వక వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ సాధారణ సమావేశం సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని తొలగించడంపై జరిగిన పరిణామాల విషయమై ఇరువర్గాల వివరణ తీసుకున్నామని, తదుపరి చర్యల నిమిత్తం నివేదికను జిల్లా కలెక్టర్కు సమర్పిస్తామన్నారు. పై సమావేశంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పందిపాటిఅనిత, కార్యాలయ సిబ్బంది, బిట్రగుంట ఏఎస్ఐ సుధాకరరెడ్డి తదితరులు ఉన్నారు.

రాయితీపై విత్తనాలు

విశాలాంధ్ర-కావలి రూరల్ : కావలి మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో వరి విత్తన రకాలైన బిపిటి 5204, కే ఎన్ ఎం 1638, ఆర్ ఎన్ ఆర్ 15048 రకాలైన వరి విత్తనాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కావలి మండల వ్యవసాయధికారి ఏ.లలిత తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి లలిత మాట్లాడుతూ ప్రస్తుతం కావలి మండలంలో వర్షాలు కురవడంతో మండలంలోని గ్రామాల్లో చెరువులకు చాలావరకు నీరు రావడం జరిగిందన్నారు. రైతులందరూ వ్యవసాయ సీజన్ మొదలు కావడంతో వరి సాగుకు సమయత్తం అవుతున్నారన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాయితీపై వరి విత్తనాలను రైతు భరోసా కేంద్రం నుండి తీసుకోవాలని కోరారు.

మనుబోలులో వర్షం- రైతాంగం హర్షం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల వ్యాప్తంగా శనివారం తెల్లవారుజామున 6 గంటల నుండి 9 గంటల వరకు ఎడతెరపి లేని వర్షం కురిసింది, గత ఐదు రోజుల క్రితం తుఫాన్ ప్రభావంతో మండలంలో వర్షాలు కురిసిన విషయం అందరికీ తెలిసిందే, మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది .కొన్ని గ్రామాల్లో వ్యవసాయం చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కొంతమంది రైతాంగం జీలగలు,తమ పొలాల్లో చదువుకుంటున్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో రబీ సీజన్లో సాగుకు ఇబ్బందులు ఉండవని పలువురు రైతులు పేర్కొంటున్నారు.గత కొద్ది నెలలుగా వర్షాలు లేక సమయంలో ఈ వర్షం ఊరటనిచ్చింది. ఏది ఏమైనా మండల వ్యాప్తంగా వర్షాలు కురవడంపై అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తీవ్ర ఎండ ప్రభావంతో విలవిల్లాడిన ప్రజానీకం వాతావరణం చల్లబడ్డంతో ఊపిరి పీల్చుకున్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలం లోని ప్రముఖ పెంచలకోన క్షే త్రం నందు శనివారం సందర్భంగా ఉదయంగం. 4 పెనుశిల లక్ష్మీనర సింహ స్వామి వారికి అభిషేకం, గం.10.30.కి శ్రీ వార్లకు వైభవంగా కళ్యాణోత్సవం,మరియు సాయం త్రం గం.5.30 లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహస్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకు లు,వేదపండితుల మంత్రోచ్చరణల తో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలం కరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది పెనుశిల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం శాశ్వత నిత్యాన్నదాన పథకమునకు నెల్లూరు జిల్లా వాస్తవ్యులు కీ"శే చింతగింజల.చిన్న పెంచలయ్య జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని రాజేశ్వరి వారి కుమారులు. ప్రదీప్, సుధీర్ రూ:-50,001/- (యాభై వేల ఒకటి) విరాళంగా ఆలయం ఉప కమీషనరు పొరెడ్డి.శ్రీనివాసులు రెడ్డి ద్వారా అందజేయడం జరిగినది.

రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందించాలి

విశాలాంధ్ర -కావలి :భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన శనివారం నాడు కావలి వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం ద్వారా అందించాలని కోరారు. నియోజకవర్గంలో రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించాలని కోరారు. రైతు భరోసా కేంద్రాల వద్ద వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారని తెలియజేశారు. రైతులను వ్యవసాయ పరంగా ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు కలవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతి స్వామి, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరు వెంకటరెడ్డి, వల్లెపు తిరుపతయ్య, గుడిపల్లి ప్రసన్నకుమార్, దేవాండ్ల రాకేష్ మేదరమెట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన లేకుంటే జీవితాంతం వికలాంగులే : మెడికవర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఎముకలు గుల్లబారడం (ఆస్టియో పోరో సిస్) వ్యాధిపై అవగాహన పెంచుకోక పోతే జీవితాంతం వికలాంగు లుగా మారే ప్రమాదం ఉందని నెల్లూరులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బి.ఎల్.ఎస్. కుమార్ బాబు, సీనియర్ ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ కె.శశిధర్రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీనా ప్రపంచ ఆస్టియోపోరోసిస్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్‌లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎముకల్లో చేవ తగ్గిపోయి,ధృఢత్వం కోల్పోయి, బోలుగా మారడాన్ని ఆస్టియోపోరోసిస్ అంటారని తెలిపారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం వికలాంగులుగా మారే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకే ప్రతీ ఏటా అక్టోబర్ 20వ తేదీన ప్రపంచ ఆస్టియోపోరోసిస్ దినోత్సవంగా జరుపుకుంటారని వివరించారు. ఈ వ్యాధి ఎలాంటి ముందస్తు లక్షణాలు లేకుండా అటాక్ చేస్తుందని, 50ఏళ్లుపైబడినప్రతీముగ్గురిలో ఒకరు, ప్రతీ ఐదు మంది పురుషుల్లో ఒకరు ఈవ్యాధితో బాధపడుతున్నట్లు గణంకాలు చెబుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ వ్యాధిబారిన పడినవారిలో ఎముకలు ధృడత్వాన్ని కోల్పోవడంతో పాటు ఎదగవని, ఆస్టియోపోరోసిస్ వ్యాధి బారినపడిన వారికి ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించవని, వ్యాధి తీవ్రత పెరిగి ఎద్దైనా ఎముక విరిగినప్పుడు మాత్రమే తెలుస్తుంది పేర్కొన్నారు. వయసుతో పాటు ఈ వ్యాధి సంక్రమించే అవకాశాలు ఉన్ననేపథ్యంలో ఎముకల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడంతోనే ఈ వ్యాధికి అడ్డుకట్ట వేయొచ్చన్నారు. ఈ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం, ముందస్తు లక్షణాలు కనిపించకపోవడంతో కేవలం20 శాతంమంది మాత్రమే ప్రతీ ఏటా ఈ వ్యాధికి చికిత్స పొందుతున్నారని డాక్టర్ కుమార్ బాబు, డాక్టర్ శశిధర్ రెడ్డి తెలియజేశారు. మోనోపాజ్ దశకు చేరుకున్న మహిళల్లోఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుందని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంవల్ల ఎముకలు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయని వెల్లడించారు. వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కాల్షియం, విటమిన్ డి, ప్రోటీన్‌లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే మద్యపానం, దూమపానంవంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కుటుంబంలో ఇంతకు ముందు ఈ వ్యాధి ఎవరికైనా ఉండి ఉంటే ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, ఈ వ్యాధిని ముందుగా గుర్తిస్తేదాన్ని నివారించడం సులువు అనివైద్యులు తెలియజేశారు.

గ్లాంజాను ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ను

పరిచయం చేసిన టొయోటా

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : పండుగ స్ఫూర్తిని మరింత పెంచుతూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ టొయోటా గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ని పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. కస్టమర్‌లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్-ఫిట్టెడ్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ ప్యాకేజీలను తీసుకోవచ్చు అని టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ కాలంలో గ్లాంజా మెరుగైన శైలి, పనితీరు, సౌలభ్యంతో వారి డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిందన్నారు. అధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్ , అధిక ఇంధన సామర్థ్యం కలిగిన పరిమిత-ఎడిషన్ టొయోటా గ్లాన్జా రూ.20,567 విలువైన 13 ప్రత్యేకమైన టీజీఏ ప్యాకేజీతో వస్తుందన్నారు. వాహనంలో ప్రీమియం క్రోమ్, బ్లాక్ బాడీ సైడ్ మౌల్డింగ్, బ్యాక్ డోర్ గార్నిష్ క్రోమ్, ఓఆర్వీఎం గార్నిష్ క్రోమ్ వంటి ప్రత్యేకమైన అంశాలు ఉన్నాయన్నారు. . అదనపు సౌలభ్యం కోసం 3డి ఫ్లోర్‌మ్యాట్, డోర్ వైజర్ ప్రీమియం,నెక్ కుషన్‌లు ఉన్నాయన్నారు. పండుగ సీజన్‌లో మా కస్టమర్‌లకు మరింత ఉత్సాహాన్ని అందించడమే లక్ష్యం అన్నారు. టొయోటా గ్లాంజా యొక్క ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో దాని డైనమిక్-స్పోర్టీ డిజైన్, అధునాతన ఫీచర్లు, అత్యుత్తమ పనితీరు కోసం ఎల్లప్పుడూ ప్రశంసించబడిందన్నారు. పండుగ ఆఫర్‌లో భాగంగా, టొయోటా గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ని ఎంచుకునే కస్టమర్‌లకు కాంప్లిమెంటరీ టిజిఎ ప్యాకేజీలు 31 అక్టోబర్ 2024 వరకు అందుబాటులో ఉంటాయాన్నారు. అన్ని టొయోటా డీలర్‌షిప్‌లలో బుకింగ్‌లు తెరిచి ఉన్నాయాన్నారు.

కలువాయిలో భారీ వర్షం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలకేంద్రంలో శనివారం భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో పాటు మెరుపులు, పిడుగుల శబ్దాలతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురైయ్యారు. కొంతమంది రైతులు పొలంలోనే వరి ఉండడంతో రైతులు ఆవేదన చెందారు.భారీ వర్షంతో రోడ్డు పై భారీగా చేరడంతో పాదాచారులు వాహన చోదకులు బాగా ఇబ్బంది పడ్డారు.

రెవెన్యూ సదస్సులో సమస్యలను పరిష్కరించుకోండి: ఆర్డీవో

విశాలాంధ్ర- కావలి: నేటి నుండి నవంబర్ 14వ తేదీ వరకు కావలి డివిజన్ పరిధిలో జరుగు గ్రామ రెవెన్యూ సదస్సులలో భూ రీ సర్వేలో ఏమైనా లోపాలు ఉన్నట్లయితే ఈ రెవిన్యూ గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవాలని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ తెలిపారు. శనివారం కావలి ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ వంశీకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో భూ రీ సర్వేలో ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే గ్రామ రెవెన్యూ సభలో పరిష్కరించుకోవాలని తెలిపారు. జాయింట్ ఫీల్డ్ లోపల ఉన్న భూమి విస్తరణం నందు వ్యత్యాసాలు ఉన్న, పట్టాదారు పేరు మార్పులు ఉన్న కో రిలేషన్ లో మార్పులు ఉన్న, గ్రామ రెవెన్యూ సభలలో ఈ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావలి డివిజన్ పరిధిలో 153 గ్రామాలు ఉండగా వాటిలో 75 గ్రామాల్లో భూ రీ సర్వే పూర్తయిందన్నారు. ఈ 75 గ్రామాలకు సంబంధించి భూ రీ సర్వే నీటి నుంచి గ్రామ రెవెన్యూ సభలలో సమస్యలు ఉన్నవారు పరిష్కరించుకోవాలని కోరారు. ఏమన్నా సమస్యలు ఉన్నవారు గ్రామ రెవెన్యూ సభలలో తమ సమస్యలను అర్జీ రూపంలో చెప్పుకుంటే 15 రోజుల కాల వ్యవధిలో తమ భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ రెవెన్యూ సభలలో ఎమ్మార్వో మండల సర్వేయర్ భూ సర్వే డిప్యూటీ తాసిల్దారు, గ్రామ సర్వేయర్ లు పాల్గొంటారని తెలిపారు. ఈ గ్రామ రెవెన్యూ సభలలో తమ సమస్యలను పరిష్కరించుకొడానికి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ గ్రామ రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఒకరోజు గ్రామ రెవెన్యూ సభలు జరుగుతాయన్నారు. కావలి డివిజన్ పరిధిలో శనివారం అల్లూరు మండలంలో పురిని, బోగోలు మండలంలో సాంబశివపురం, దగదర్తి మండలంలో మారెళ్ళ పాడు, దుత్తలూరు మండలంలో బ్రహ్మేస్, వింజమూరు మండలంలో బుక్కాపురం, విడవలూరు మండలంలో నందిగుంట, కలిగిరి మండలంలో వెంకన్నపాడు, కావలి మండలంలో మన్నంగిదిన్నే, కొడవలూరు మండలంలో నాయుడుపాలెం గ్రామంలో రెవిన్యూ సభలు జరుగుతున్నాయని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ తెలిపారు.

రాష్ట్ర మంత్రులను కలిసిన మాలేపాటి

విశాలాంధ్ర-కావలి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మైన్స్, జియాలజీ ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర మర్యాదపూర్వకంగా కలిసి కొంతసేపు ముచ్చటించారు. అనంతరం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వం కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కావలి నియోజకవంలో తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై చర్చించారు. వీరితోపాటు టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ ఉన్నారు.

దర్జీల సమస్యలపై సీఎంకు అర్జీని అందించిన షేక్ రఫీ

విశాలాంధ్ర- కందు కూరు రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ అమరావతిలో చంద్రబాబు నాయుడునీ కలిసి రాష్ట్రంలోని టైలర్ల సమస్యలపై స్పందించాలని వారికి 50.ఏ డ్లకు పింఛన్ సదుపాయం కల్పించాలని, టైలరింగ్ షాపులకు విద్యుత్తు రాయితీని అందించడంతోపాటు ఆర్థిక చేయూతను కూడా కల్పించాలని కోరారు.

బోగోలులో ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 21వ తేదీ మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత అధ్యక్షతన ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టబోయే పనులు, వివిధ శాఖల అభివృద్ధిపై సమీక్ష, ఇతర అంశములపై చర్చ జరుగుతుందన్నారు. సమావేశానికి మండలం లోని అందరూ ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

బ్రాహ్మణక్రాక పంచాయతీలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక పంచాయతీ ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి. పంచాయతీ సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య సిబ్బంది మురుగు కాలువలలో ఉన్న పూడిక తీశారు.

పంచాయతీ రికార్డులు పరిశీలించిన ఈఓపిఆర్‌డి

విశాలాంధ్ర -మనుబోలు: మను బోలు పంచాయతీ రికార్డులను ఈఓపి ఆర్డి నారాయణ శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా పలు విషయాలను కార్యదర్శి గరుడుయను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు,కుక్కల స్వైర విహారం తదితర వాటిపై చర్చించారు. పంచాయతీలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సిబ్బంది పనితీరు తదితరాలు పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల కాలం కావడంతో మంచినీటిపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గరుడయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రెవెన్యూ సమస్యలపై గ్రామసభ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం సాంబశివ పురంలో గతంలో జరిగిన రీసర్వేలోతలెత్తినసమస్యలు, మార్పులు, చేర్పులపై శనివారం తాసిల్దార్ మలిశెట్టిసురేష్ బాబు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మండలంలో గతంలో రీ సర్వేనిర్వహించిన జక్కపల్లి గూడూరు, ఉమామహేశ్వరపురం, ముంగమూరు, తాళ్లూరు, మల్లాయపాలెం గ్రామాలలో కూడా ఈనెల 23 నుండి నవంబర్ 8వ తేదీవరకు గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. సాంబశివపురంలో జరిగిన గ్రామసభలో రీసర్వేలో తలెత్తిన వివిధ సమస్యలపై 40 వరకు అర్జీలు వచ్చాయని, వాటినిపరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. పై గ్రామసభలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ గీత, డివిజనల్ సర్వేఇన్స్పెక్టర్లు వాసు, రాము, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వాజిద్, మండలసర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు మాల్యాద్రి, దొరసాని గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.